శ్రీమతే నారాయణాయ నమ:

శ్రీమతే రామానుజాయ నమ:

జై శ్రీమన్నారాయణ!

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో...






# సమతా కుంభ్ - 2026

## శ్రీ రామానుజాచార్య - 108 దివ్యదేశాల నాల్గవ బ్రహ్మోత్సవాలు

## 30-01-2026 To 09-02-2026

అందరికీ శుభస్వాగతం

# సమతాకుంభ్ - 2026

## ప్రేమపూర్వక స్వాగతం

ప్రియ భగవత్ బంధువులారా!

వేయి సంవత్సరాలకి పూర్వం శ్రీపెరుంబూదూర్ క్షేత్రంలో దయాసాగరులైన భగవద్రామానుజులవారు ఆవిర్భవించారు. బాల్యదశ నుండి అసమాన అలౌకిక ప్రతిభాశాలియై, సమాజోద్ధారణకి తగిన శక్తి సామర్థ్యాలు కలిగి ఉండేవారు. ప్రతి విషయం తార్కికంగా ఆలోచిస్తూ ప్రమాణ బద్ధంగా నిరూపిస్తుండేవారు.

వేదసారమైన మంత్రార్థాన్ని ఉపదేశం పొందడానికని 18సార్లు గోష్ఠీపూర్ణులనే ఆచార్యుల వద్దకి వందమైళ్ళు నడిచి పోయేవారు, వారు 'కాదు' తర్వాత అంటే మళ్ళీ తిరిగి వచ్చారు. అన్నిసార్లు వందలాది మైళ్ళ ప్రయాణంలో ఎదురైన సన్నివేశాలు, వ్యక్తుల ఆర్తి, వారి హృదయాన్ని కరిగించాయి. రామానుజుల దృఢదీక్షని చూసి గురువు మంత్రార్థాన్ని ఉపదేశించారు.

గంభీర ఉదార హృదయులైన భగవద్రామానుజులు సమాజంలోని అసమానతలని తొలగిస్తూ, నిమ్న వర్గాలలోని వారికి కూడా మంత్రోపదేశాన్ని అనుగ్రహించడమే కాకుండా, ఆలయాల ద్వారాలు తెరచి భగవంతుని దర్శనానికి దళితులూ, దీనులూ కూడా అర్హులేననే సమతని చాటారు. అంతేకాక శ్రీరంగాది క్షేత్రాలలో అన్ని వర్గాల వారికి సేవలందించే అవకాశం కల్పించారు.

భగవద్రామానుజులు శాస్త్రాధ్యయనం ద్వారా భగవంతునిలోని ఉదార హృదయాన్ని, సమతాభావనని బాగా అవగతం చేసుకున్నారు. శ్రీ తిరుమల నంబి గారి నుండి 18మార్లు శ్రీరామాయణార్థాన్ని గ్రహిస్తున్న సందర్భంలో... రఘుకుల తిలకుడైన శ్రీ రామచంద్ర ప్రభువు ఒక ఆటవికుడైన గుహునితో, పక్షియైన జటాయువుతో, బోయవనితయైన శబరితో, సుగ్రీవాది వానరగణంతో, రాక్షసజాతికి చెందిన విభీషణునితో సమాన స్నేహభావంతో, సమతా భావనతో ప్రవర్తించిన తీరుకి ప్రభావితులైనారు.

అలాగే శ్రీకృష్ణావతారంలో ఒక మాలాకారుని, ఒక కుబ్జని, రాక్షస జాతికి చెందిన ఘంటాకర్ణుని కూడా సమానంగ అనుగ్రహించడమే కాక, భగవద్గీత 9వ అధ్యాయంలో పాపయోనులలో జన్మించిన వారైనా, నన్ను ఆశ్రయిస్తే, ఉజ్జీవింప చేస్తానని భగవానుడు భరోసా ఇవ్వడం శ్రీరామానుజులలో సమతాస్ఫూర్తిని నింపింది.

భగవద్రామానుజులు తమ జీవిత కాలంలో సేవించిన 108 దివ్యదేశాలలో వివిధ రూపాలలో భగవంతుడు ఋషులని, మానవులనే కాక పశు, పక్ష్యాదులను కూడా అనుగ్రహించిన రీతి కూడా "సమతా ప్రేరణని" కలిగించింది. ఇలా ఆయా ఆలయాల చరిత్రల నుండి, మన వైదిక వాఙ్మయంలోని పురాణేతిహాసాల నుండి స్ఫూర్తిని పొంది, సమాజంలో సమతా భావనలని వెదజల్లిన మహనీయులు సమతామూర్తి భగవద్రామానుజులు.

నేటి సమాజంలో సమతాస్ఫూర్తిని నింపడానికి, స్నేహ సౌహార్దాలు నింపి, అస్తవ్యస్తతలను తొలగించడానికి " సమతామూర్తి" గ 2022 సంవత్సరం, ఫిబ్రవరి 5వ తేదీన మన భారతదేశ ప్రధానమంత్రివర్యులు మాననీయ శ్రీమాన్ నరేంద్రమోడి గారు లోకార్పణ చేస్తూ ఆవిష్కరించారు. ఫిబ్రవరి 13వ తేదీన నాటి భారత రాష్ట్రపతి శ్రీ రామనాథ్ కోవింద్ గారు స్వర్ణ రామానుజుల మూర్తిని ఆవిష్కరించారు. 216 అడుగుల ఔన్నత్యంతో భగవద్రామానుజులు ప్రపంచ దృష్టినంతటినీ ఆకర్షిస్తున్నారు. 2023 నుండి ఆ సమతామూర్తి ఆవిర్భావ వార్షికోత్సవాన్ని "సమతాకుంభ్" పేరుతో సమతామూర్తి స్ఫూర్తికేంద్ర నిర్మాత, జగదాచార్యులైన శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి వారు నిర్వహింప చేస్తున్నారు. ఈ సంవత్సరం 4వ వార్షికోత్సవం "సమతాకుంభ్ -2026" పేరుతో జరుపుకోబోతున్నాం. ప్రపంచంలో మరెక్కడా దర్శించలేని విభిన్న వినూత్న ఉత్సవాలనిక్కడ సేవిద్దాం!

18 గరుడులపై దివ్యదేశాధీశుల సేవ, 108 రూపాలతో జగన్మాతా పితరులైన లక్ష్మీ నారాయణుల కళ్యాణం వంటి అనేక అపూర్వ మహోత్సవాలకి భగవద్బంధువులందరికీ సాదర స్వాగతం! రండి! పాల్గొనండి!

సమతామూర్తి భగవద్రామానుజులతో పాటు, 108 దివ్యదేశాలని సందర్శించి, భగవదనుగ్రహానికి పాత్రులు కండి!



జై శ్రీమన్నారాయణ

శ్రీమతే నారాయణాయ నమ:

జై శ్రీమన్నారాయణ!

శ్రీమతే రామానుజాయ నమ:

JANUARY 2026 **30** 07:30am onwards

## నిత్య కార్యక్రమములు

### ఉదయం

5:45 గం॥ల నుండి

సుప్రభాతం

అష్టాక్షరీ మంత్రజపం

ఆరాధన, సేవాకాలం,

హోమములు ఆరంభం

శాత్తుముఱై, తీర్థప్రసాద గోష్ఠి

నిత్యపూర్ణాహుతి, బలిహరణ

18 దివ్యదేశ మూర్తులకు తిరుమంజనసేవ

విశేష ఉత్సవములు

సాంస్కృతిక కార్యక్రమాలు

### సాయంత్రం

5:00 గం॥ల నుండి

శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ

సాకేత రామచంద్ర స్వామి, 18 దివ్యదేశ మూర్తులు,

18 గరుడులపై తిరువీధి సేవగా యాగశాలా ప్రవేశం

నిత్యపూర్ణాహుతి, మంగళాశాసనం, తీర్థ, ప్రసాద గోష్ఠి

# భగవద్ రామానుజుల వారికి అభిషేకముతో ఉత్సవం ఆరంభం



**సా॥ 6:00 గం॥ల నుండి అంకురారోపణ**





JANUARY 2025 **31** 7:00am onwards

జై శ్రీమన్నారాయణ!

STATUE OF EQUALITY

# ధ్వజారోహణం

సంతానము లేని వారికి ఉచితముగా

గరుడ ప్రసాదము ఇవ్వబడును



# అగ్ని ప్రతిష్ఠ &

# సూర్యప్రభవాహన సేవ

సామూహిక శ్రీరామ అష్టోత్తర శతనామార్చన



సాయంత్రం: 6.00-8.30

## సాకేత రామచంద్ర ప్రభువుకు శేష వాహన సేవ,

1 - 18 దివ్యదేశములలో కొలువుదీరిన

దివ్యదేశాధీశులకు 18 గరుడ సేవలు





8:30 P.M పూర్ణాహుతి, శాత్తుముఱై, తీర్థ, ప్రసాద గోష్ఠి

FEBRUARY 2026 **01** 10:30am onwards

జై శ్రీమన్నారాయణ!

STATUE OF EQUALITY

# 18 దివ్యదేశ మూర్తులకు తిరుమంజన సేవ



**11:30 am - 1:00 pm**

# శ్రీరామ అష్టోత్తర శత నామార్చన

సాయంత్రం:
6.00-8.30

# సాకేత రామచంద్ర ప్రభువుకు చంద్ర వాహన సేవ,

## 19 - 36 దివ్యదేశములలో కొలువుదీరిన దివ్యదేశాధీశులకు 18 గరుడ సేవలు





**8:30 P.M** పూర్ణాహుతి, శాత్తుముఱై, తీర్థ, ప్రసాద గోష్ఠి

**FEBRUARY 2026** **02** **10:30am onwards**

జై శ్రీమన్నారాయణ!

STATUE OF EQUALITY

# 18 దివ్యదేశ మూర్తులకు తిరుమంజన సేవ



11:30 am - 1:00 pm

## రామానుజ నూత్తందాది

## సామూహిక పారాయణము

సాయంత్రం: 6.00-8.30

## సాకేత రామచంద్ర ప్రభువుకు హనుమద్వాహన సేవ,

### 37 - 54 దివ్యదేశములలో కొలువుదీరిన దివ్యదేశాధీశులకు 18 గరుడ సేవలు





**8:30 P.M** పూర్ణాహుతి, శాత్తుముఱై, తీర్థ, ప్రసాద గోష్ఠి

FEBRUARY 2026 **03** 10:30am onwards

జై శ్రీమన్నారాయణ!

STATUE OF EQUALITY

# 18 దివ్యదేశ మూర్తులకు తిరుమంజన సేవ

**11:30 am - 1:00 pm**

## డోలోత్సవం



సాయంత్రం: 6.00-8.30

## సాకేత రామచంద్ర ప్రభువుకు గజవాహన సేవ

### 55 - 72 దివ్యదేశములలో కొలువుదీరిన దివ్యదేశాధీశులకు 18 గరుడ సేవలు





**8:30 P.M** పూర్ణాహుతి, శాత్తుముఱై, తీర్థ, ప్రసాద గోష్ఠి

FEBRUARY 2026 **04**

జై శ్రీమన్నారాయణ!

STATUE OF EQUALITY

## సాయంత్రం: 5.00.నుండి ప్రధాన వేదికపై

సకల లోక రక్షకుడికి, సర్వరూప ధారుడికి, సర్వనామ సంకీర్తికి
108 రూపాలలో చారిత్రాత్మక, అపూర్వ, అద్భుత

# శాంతి కళ్యాణ మహోత్సవం



FEBRUARY 2026 **05** 10:30am onwards

జై శ్రీమన్నారాయణ!

STATUE OF EQUALITY

# 18 దివ్యదేశ మూర్తులకు తిరుమంజన సేవ

**11:30 am - 1:00 pm**

# వసంతోత్సవం





సాయంత్రం:
6.00-8.30

## సాకేత రామచంద్ర ప్రభువుకు అశ్వవాహన సేవ

**73 - 90 దివ్యదేశములలో కొలువుదీరిన దివ్యదేశాధీశులకు 18 గరుడ సేవలు**



**8:30 P.M**

పూర్ణాహుతి,
శాత్తుముఱై,
తీర్థ, ప్రసాద గోష్ఠి



FEBRUARY 06 2026 10:30am onwards

జై శ్రీమన్నారాయణ!

STATUE OF EQUALITY

# 18 దివ్యదేశ మూర్తులకు తిరుమంజన సేవ



11:30 am - 1:00 pm

## సామూహిక లక్ష్మీ పూజ

మరియు

## గద్యత్రయ పారాయణము

సాయంత్రం:
6.00-8.30

## సాకేత రామచంద్ర ప్రభువుకు గరుడవాహన సేవ

91 - 108 దివ్యదేశములలో కొలువుదీరిన
దివ్యదేశాధీశులకు 18 గరుడ సేవలు



8:30 P.M

పూర్ణాహుతి,
శాత్తుముఱై,
తీర్థ, ప్రసాద గోష్ఠి



FEBRUARY 2026 **07** 10:30am onwards

జై శ్రీమన్నారాయణ!

STATUE OF EQUALITY

# 18 దివ్యదేశ మూర్తులకు తిరుమంజన సేవ



మధ్యాహ్నం: 12.00 గం॥ల నుండి

సమతామూర్తి స్ఫూర్తి కేంద్రములో

సువర్ణ రామానుజులకు 108 దివ్యదేశాల మర్యాద సమర్పణ

## ఆచార్య వరివస్య



క్షీర సాగర శయనునికి, సర్వభూత భావనునికి, విశాల నేత్రునికి, లీలావిహారికి 18 రూపాలలో

సాయంత్రం:
6.00-8.30

## తెప్పోత్సవం



FEBRUARY 2026 **08** 10:30am onwards

జై శ్రీమన్నారాయణ!

STATUE OF EQUALITY

# రథోత్సవం





# చక్రస్నానం





FEBRUARY 2026 **09** 10:30am onwards

జై శ్రీమన్నారాయణ!

STATUE OF EQUALITY

# శ్రీపుష్పయాగం, ద్వాదశారాధన, దేవతోద్వాసన, మహా పూర్ణాహుతి







**10-2-2026 తేదీన 1 నుండి 26 వరకు**

కొలువుతీరిన దివ్యదేశాధీశులకు ఉత్సవాన్త స్నపనం

**11-2-2026 తేదీన 27 నుండి 54 వరకు**

కొలువుతీరిన దివ్యదేశాధీశులకు ఉత్సవాన్త స్నపనం

**12-2-2026 తేదీన 55 నుండి 82 వరకు**

కొలువుతీరిన దివ్యదేశాధీశులకు ఉత్సవాన్త స్నపనం

**13-2-2026 తేదీన 83 నుండి 108 వరకు**

కొలువుతీరిన దివ్యదేశాధీశులకు ఉత్సవాన్త స్నపనం

జై శ్రీమన్నారాయణ!

STATUE OF EQUALITY

# కైంకర్య వివరములు

## యాగశాలా కైంకర్యములు



ఒక యజ్ఞ కుండ కైంకర్యము - 6,000/-

ఒక పూట పూర్తి యాగశాలా కైంకర్యం - 51,000/-

## పుష్ప కైంకర్యములు



ఒక ఆలయమునకు ఒకరోజు పుష్ప కైంకర్యం - 3,000/-

ఒక ఆలయమునకు 10 రోజులు పుష్ప కైంకర్యం - 25,000/-

## వాహన సేవలు



ఒక గరుడ వాహనమునకు పుష్ప కైంకర్యం - 11,000/-

## వస్త్ర సమర్పణ



ఒక దివ్యదేశమునకు - 25,000/-

ఒక దివ్యదేశ ఉత్సవ మూర్తులకు - 5,000/-

## తదీయారాధన

ఒక వ్యక్తికి - 100/-

## గోసేవా - గోదానం

3 సంవత్సరములకు గోగ్రాసం కొరకు - 30,000/-

## ఇంకా మనకోసం..

తిరుమంజనము - 5,000/-

విశేషోత్సవములు - 5,000/-

సామూహిక అర్చన - 500/-

కళ్యాణోత్సవము - 5000/-

## సర్వ కైంకర్య సేవ - 1,08,000

ఒక రోజు గరుడ సేవ

కళ్యాణోత్సవము

వసంతోత్సవము

డోలోత్సవము

తెప్పోత్సవము


తిరుమంజన సేవ

అర్చనలు

ఒక దివ్యదేశమునకు వస్త్రసమర్పణ

9 రోజులు ప్రత్యేక వసతి

వివరాలకు... 7901422022



శ్రీమతే నారాయణాయ నమ:    జై శ్రీమన్నారాయణ!    శ్రీమతే రామానుజాయ నమ:

STATUE OF EQUALITY®



సమతామూర్తి శ్రీరామానుజాచార్య స్వామి మన మధ్య ఆవిర్భవించి అప్పుడే నాల్గవ ఏడాది కావస్తోంది. ఈ నాల్గవ వార్షికోత్సవాన్ని

# సమతా కుంభ్ - 2026

## శ్రీరామానుజాచార్య - 108 దివ్యదేశాల బ్రహ్మోత్సవాలుగా

జరుపుకుందాం !

చిన్న, పెద్ద, స్త్రీ, బాల, వృద్ధ, జాతి, కుల, మతాల

తారతమ్యాలకతీతంగ

మనమంతా కలసి భగవన్మార్గంలో నడవాలనే

ఆ రామానుజాచార్యుల ఆశయాలను సాకారం చేద్దాం!

**రండి! అందరం ఆనందంగ జరుపుకుందాం!**



**STATUE OF EQUALITY®**
సమతామూర్తి స్ఫూర్తి కేంద్రం,
శ్రీరామనగరం, ముచ్చింతల్, శంషాబాద్,
హైదరాబాద్, తెలంగాణ, భారతదేశం - 509325
7901422022
statueofequality.org    chinnajeeyar.org

To participate
SCAN HERE

రండి..    దర్శించండి..    తరించండి..